# రాజేశ్వరపురం లో న్యూ ఇయర్ జోష్



నేలకొండపల్లి, కెరటం న్యూస్

నెలకొన్నపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామంలో ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలు అన్ని వర్గాల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు ప్రధానంగా న్యూ ఇయర్ వేడుకల్లో రాజేశ్వరపురం గ్రామంలో చిన్న పెద్ద అనే తేడాలకుండా మండలం లోని ప్రతి గ్రామములో న్యూ ఇయర్ వేడుకలు అంగరంగ వైభవంగా జరుకున్నారు. కులమాత బేధం అనే తేడా లేకుండా అందరు న్యూ ఇయర్ కి ఫ్రెండ్స్ కి బంధుమిత్రులకు శుభాకాంక్షలు తెలుపుకొని ఆదర్తి 12:00 గంటలకు కేకులు కట్ చేసుకొని శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులను గ్రామ పెద్దలు శుభాకాంక్షలు తెలిపి కొత్త జీవితంలో సరికొత్త ఆశలతో జీవితాలను ప్రారంభించాలని, అనుకున్న లక్ష్యాలను సాధించాలని వారు కోరారు.

కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్

సోమవారం, జనవరి 01, 2024 కెరటం న్యూస్

### మంత్రి పొంగిలేటి పర్యటనను

# సక్సెస్ చేయండి



నేలకొండపల్లి, కెరటం న్యూస్

ప్రజా నాయకులు, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేలకొం డపల్లి మండలంలో నేడు పర్యటించిన సందర్భంగా ప్రతి ఒక్కరు ఆయన పర్యటనలో పాల్గొని విజయవంతం చేయాలని నేలకొండపల్లి మండలం లోని రాజేశ్వరపురం గ్రామ ఉపసర్పంచ్ చిట్యాల రమేష్ కోరారు. నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన సందర్భంగా రాజేశ్వరపురం గ్రామ ఉపసర్పంచ్ చిట్యాల రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లాలో సోమవారం పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 03.00 గంటల వరకు తన స్వగ్రామమైన కల్లూరు మండలం నారాయణపురంలో, సాయంత్రం 04.00 గంటల నుంచి ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు అందుబాటులో ఉంటారని ప్రకటనలో తెలిపినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పగిళ్ల పృథ్వి, రెడ్డబోయిన నవీన్, మునగంటి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

### డా.కావ్యను వరించిన

# మరో పురస్కారం

## డా.కావ్యచంద్ యాలముడికి 'వైద్య శ్రీ అవార్డు-2023'



హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

మెగాసిటీ నవకళా వేదిక 24వ వార్షికోత్సవం సందర్భం గా,హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమం లో వైద్యరంగంలో ఎండోక్రినాలజీ, మధుమేహం, జనరల్ మెడిసిన్, క్రిటికల్ కేర్ విభాగాల్లో అందిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా అత్యాధునిక వైద్య సేవలుకు గాను కావ్య హాస్పిటల్స్ ఖమ్మం సీఈఓ డా.కావ్యచంద్ యలమూడి కి 'వైద్య శ్రీ అవార్డు-2023' లాబించింది. కార్యక్రమం లో ముఖ్య అతిధుల గా తెలంగాణా శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బి.ప్రకాష్, మాజీ బి.సి కమీషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్, సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా డా.కావ్యచంద్ యలమూడి 'వైద్యశ్రీ అవార్డు-2023' అందుకున్నారు. కార్యక్రమం లో కావ్య హాస్పిటల్స్ చైర్మన్ రవీందర్ యలమూడి,ప్రసూన పారుపల్లి మరియు సిబ్బంధి పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.




### ఎమ్మెల్యే నాగరాజును కలిసిన

# ఉద్యోగ సంఘాలు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి

వర్దన్నపేట ఎమ్మెల్యేగా గెలుపొందిన కె ఆర్ నాగరాజు ను వరంగల్, ఖమ్మం, కోరుట్ల సంబంధించిన ఉద్యోగ సంఘ నాయకులు, దళిత ప్రజాసంఘా నాయకులు ఎమ్మెల్యేను కలిసి సత్కరించారు. అభినందనలు తెలిపారు. ఆదివారం నాడు సాయంత్రం సందర్భంగా సంఘ నాయకులు ఆయన్ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఉద్యోగస్తుల సమస్యల పరిష్కరించాలని, కోరారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగస్తులకు అండగా ఉంటుందని వారి సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నిస్తుందని, ఉద్యోగస్తులు కూడా కష్టపడి పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు ప్రజలకు సేవ చేయాలని కోరారు, ఈ సందర్భంగా ఖమ్మం ఫిరంగి వాసు సవ్వడి సెల్ పాయింట్, పే బ్యాక్ టు సొసైటీ నూతన సంవత్సర క్యాలెండర్ 2024 ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎక్సైజ్ సీఐ పోశెట్టి, లక్ష్మణరావు, శ్రీనివాసరావు, వరంగల్ డిపిఆర్ఓ లక్ష్మణరావు, ప్రొఫెసర్ వెంకయ్య, డాక్టర్ బిక్షాలు, కేయూ మాల సంఘం అధ్యక్షులు డాక్టర్స్ వెంకటేశ్వర్లు, డాక్టర్ జగన్మోహన్, ఎం అశోక్ అడ్వకేట్, జెన్కో కాటం రవి, మౌన స్వామి జూనియర్ అసిస్టెంట్ రెవెన్యూ డిపార్ట్మెంట్ నర్సంపేట. డాక్టర్ జగన్ తదితరులు పాల్గొన్నారు

